## నయా ఫాసిస్టు విధానాలపై పోరాటం



- బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే విద్యార్థి నేతలపై వేటు
- హిందూ..హిందుస్థానీ అంటూ పాఠ్యపుస్తకాలలో మార్పు
- ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు వీపీ సాను
- జనం కోసం ప్రాణమిచ్చేవాడే నిజమైన హీరో
- సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి
- ఖమ్మంలో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు
- ఖమ్మం నగర వీధుల్లో ర్యాలీగా కదం తొక్కిన విద్యార్థులు

3


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

శనివారం 26 ఏప్రిల్ 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


# ఉద్యోగ సంఘాలంటే సర్కారుకు చిన్నచూపు

- టీజీఈ జేఏసీ నేత మారం జగదీశ్వర్ తీవ్ర అరోపణ
- మంత్రుల పేషీల్లో మాకు గుర్తింపు లేదని అవేదన
- ఉద్యోగుల అవేదన ప్రభుత్వానికి తెలిసేలా చేస్తాం...ఏలూరి శ్రీనివాసరావు ధ్వజం
- డిమాండ్లు పరిష్కరించాలని ఖమ్మంలో కదం తొక్కిన ఖమ్మం జిల్లా ఉద్యోగులు
- కలెక్టరేట్ నుండి మోటార్ సైకిల్ ర్యాలీ





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

ఉద్యోగ సంఘాలు అంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చిన్న చూపుగా ఉంది... మంత్రుల పేషీల్లో కనీసం మమ్మల్ని ఉద్యోగ సంఘాల బాధ్యులుగా గుర్తించడం లేదు... అధికారంలోకి వచ్చి 16 నెలలైనా ఉద్యోగుల డిమాండ్ లను పరిష్కరించడంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోలే కపోయింది... అందుకే ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం ఉద్యమించక తప్పడం లేదు.. ప్రభుత్వానికి ఉద్యోగుల ఇబ్బందులు తెలిసేలా చేస్తాం.... ప్రత్యేక ఉద్యమ కార్యచరణ ప్రకటించి ప్రభుత్వంపై

మిగతా 2లో..

## కేసీఆర్ ది ఆశయశుద్ధి, చిత్తశుద్ధి

- గాంధేయ మార్గంతో రాష్ట్రం సాకారం..
- కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు..
- ఆదివారం వరంగల్ లో జరుగనున్న బహిరంగసభను విజయవంతం చేయాలి :
- ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతమధుసూదన్..
- ధాన్యం కొనుగోళ్లలో రాజకీయం.. మాజీ ఎమ్మెల్యే సండ్ర..
- బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలి.. మాజీ ఎమ్మెల్యే కందాళ..

4



## యస్.బి.ఐ.టి.లో ఘనంగా ఆరోహన్ 2025 టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు

5



# ఉద్యోగ సంఘాలంటే సర్కారుకు చిన్నచూపు





(మొదటిపేజీ తరువాయి..)

పోరాటం చేయక తప్పదు... ఇకనైనా ప్రభుత్వం గుర్తించి ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని... ఉద్యోగ సంఘాల బాధ్యులు మారం జగదీశ్వర్, ఏలూరి శ్రీనివాసరావు, గుంటుపల్లి శ్రీనివాసరావు, తదితరులు అన్నారు. ఖమ్మం జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన బైక్ ర్యాలీలో ఖమ్మం జిల్లా ఉద్యోగులు పాల్గొన్నారు. .పెండింగ్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలి, పిఆర్సి వెంటనే అమలు చేయాలి, ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని నినాదాలు చేస్తూ ఐడీఓసి నుండి టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉద్యోగ సదస్సులో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ.... ప్రభుత్వం ఫైనాన్షియల్ ఇయర్ మొదట్లోనే నెంబర్ స్టేట్మెంట్ పంపే ముందు ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను మినహాయించి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిం చాలని, ఉద్యోగుల సంక్షేమం బాగుంటేనే ఉద్యోగులు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో చురుగ్గా పాల్గొంటారని మారం జగదీశ్వర్ అన్నారు. జేఏసీ కార్యాచరణ అంచలంచెలుగా ప్రకటిం చడంలోనే ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు కల్పించాలని ఉద్దేశం ఉన్నదని అన్నారు. 30 రోజులు నిరంతరాయంగా పనిచేస్తున్న ఉద్యోగులు తమకు రావలసిన న్యాయబద్ధంగా రావలసిన జీతాన్నే అడుగుతున్నామని ఉద్యోగులు తమ సొంత డబ్బులు దాచుకున్న జిపిఎఫ్ లోన్ పెట్టుకుంటే రెండు సంవత్సరాల అయినా రావడంలేదని దీంతో ఉద్యోగ వర్గం తీవ్ర మనోవేదనకు గురవుతుందని జగదీశ్వర్ అన్నారు. ప్రభుత్వం వచ్చి 16 నెలలైనా ఇప్పటికీ మంత్రుల పేషీల్లో ఉద్యోగ సంఘ నాయకులని గుర్తించడం లేదని దీనిని బట్టి ఉద్యోగ సంఘాల పై ప్రభుత్వానికి ఎంత చిన్నచూపు ఉందో అర్థమవుతుందని మారం



జగదీశ్వర్ అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ) చెల్లింపు, బకాయిలతో సహా 5 డీఏ ల చెల్లింపు విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని, కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, ఉద్యోగ భద్రతపై స్పష్టమైన విధానం రూపొందించాలని, వివిధ శాఖల్లో చెల్లింపు బాకీలున్న పెండింగ్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం త్వరగా టీజీఈ జేఏసీ తో సమావేశము ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈరోజు ఖమ్మం జిల్లాలో జరిగిన ఉద్యోగ ర్యాలీ ఉద్యోగ సదస్సుకు హాజరైన ఉద్యోగుల స్పందన చూస్తే ఉద్యోగుల్లో ఎంత అసంతృప్తి ఉందో ప్రభుత్వం గమనించాలని క్రింద స్థాయి ఉద్యోగుల నుండి జేఏసీ నాయకత్వంపై విపరీతమైన ఒత్తిడి ఉందని ఏలూరి అన్నారు. ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి ఈ అంశంపై వ్యక్తిగత శ్రద్ధ వహించి, ఉద్యోగుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మే



4వ తేదీ రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తామని ఏలూరి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ మన్నెబోయిన తిరుపతి ఖమ్మం జిల్లా టిజిఇజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కో-చైర్మన్ లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, యూటీఎఫ్ సెక్రటరీ పారుపల్లి నాగేశ్వరరావు, టిజిఇజేఏసీ రాష్ట్ర కో- చైర్మన్ దేవరకొండ సైదులు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరి సునీల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మామునూరి రాజేష్, టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్,జిల్లా అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు, హెడ్మాస్టర్స్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు వీరస్వామి టిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టిజిఓస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, ఎంపీఓస్ అసోసియేషన్ మల్లెల రవీంద్ర ప్రసాద్, తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, ఎస్జిపిఏటీ జిల్లా అధ్యక్షులు పరిస పుల్లయ్య, పెన్షనర్స్ సంఘం ఎం.సుబ్బయ్య, డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ బాబు రత్నాకర్, ఎస్.టి.ఎఫ్ జి .యాదగిరి, ఎస్టియు దొడ్డ వరప్రసాదరావు, తెలంగాణ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా



అధ్యక్షులు సూరంపల్లి రాంబాబు, టీజీజెఎల్ఏ సెక్రటరీ ఎం తిరుపతిరావు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు, ఎస్టిఎఫ్ జనరల్ సెక్రెటరీ ఎస్కే. మన్సూర్, టీజీవోస్ హౌస్ బిల్డింగు సొసైటీ అధ్యక్షులు పి.విజయ్ కుమార్,టి.జి.ఓ మహిళా విభాగం అధ్యక్షురాలు ఉషశ్రీ, శ్రీదేవి టి.జి. పి.ఆర్.టి యు మట్ట శ్రీనివాసరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు, వెంకటరమణ, అంజమ్మ డ్రైవర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పంచాయతీ సెక్రెటరీ అసోసియేషన్ బి .తిరుపతిరావు, ఎన్ రమేష్ ,గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ ఎస్వీ ప్రసాద్ కే వేణుగోపాల్ ఐ.జి.ఎస్ రాజు, ఐ. కె. పి. జె. లక్ష్మణరావు, వెంకట రామారావు, అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ భవాని, పద్మ , రఘుపతి విజయ కుమారి మల్లేశ్వరి, నాగమణి, విజయలక్ష్మి,ఆశా వర్కర్స్ అసోసియేషన్ ఈ.కరుణ కే. రమణ పోలీస్ అసోసియేషన్ ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నయా ఫాసిస్టు విధానాలపై పోరాటం

- బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే విద్యార్థి నేతలపై వేటు
- హిందూ..హిందుస్థానీ అంటూ పాఠ్యపుస్తకాలలో మార్పు
- ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు వీపీ సాను
- జనం కోసం ప్రాణమిచ్చేవాడే నిజమైన హీరో
- సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి
- ఖమ్మంలో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు
- ఖమ్మం నగర వీధుల్లో ర్యాలీగా కదం తొక్కిన విద్యార్థులు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా భారత విద్యార్థి ఫెడరేషన్ అలుపెరుగని పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను తెలిపారు. హిందూ హిందుస్తానీ అంటూ కేంద్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాల్లో మార్పులు తీసుకొస్తుందని అన్నారు. బీజేపీ, మోడీకి వ్యతిరేకంగా మాట్లాడిన విద్యార్థి నేతలను విద్యాలయాల నుంచి సస్పెన్షన్ చేస్తుందన్నారు. వేలాది మంది కోసం పోరాడేవాడే నిజమైన హీరో అని సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి అన్నారు. ఖమ్మంలో మూడు రోజులపాటు కొనసాగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం (సీతారాం ఏచూరి నగర్)లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్. మూర్తి అధ్యక్షతన శుక్రవారం ప్రారంభమయ్యాయి. దీనికి ముందు కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వీపీ సాను మాట్లాడారు. కాశ్మీర్లో పర్యాటకులపై దాడికి భద్రత వైఫల్యమే కారణమని పేర్కొన్నారు. పార్లమెంటు మొదలు పుల్వామా వరకు అనేక చోట్ల ఉగ్రదాడులు జరుగుతున్నాయని, ప్రధానిగా మోడీ, హోం మినిస్టర్ గా అమిత్ షాకు కొనసాగే అర్హత లేదన్నారు. పెహల్ గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చారంటే ఇది పూర్తిగా భద్రత వైఫల్యమేనన్నారు. నరేంద్ర మోడీ, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడారని యూనివర్సిటీ విద్యార్థి నేతలపై వేటు వేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ హెచ్ సీయూ భూముల కాజేస్తున్నారన్నారు. విద్యార్థి సమస్యలపై ప్రశ్నించినందుకు విద్యార్థి నేతలపై దేశద్రోహం కేసు నమోదు చేస్తున్నారని తెలిపారు. టీఐఎస్ఎస్ రీసెర్చ్ స్కాలర్ రాందాస్ పై రెండేళ్లు




వేటు వేసిన విషయాన్ని ప్రస్తావించారు. నయా ఉదారవాద విధానాలు పెట్రేగుతున్నాయని చెప్పారు. కశ్మీరీ ప్రజలపై ఆర్ఎస్ఎస్, హిందుత్వ మతోన్మాద శక్తులు దాడి చేస్తున్నాయన్నారు. ఫాసిస్టు, మతోన్మాద విధానాలను రూపుమాపాలని కోరారు.

**పోరాటాలకు ఏకైక మార్గం చైతన్యం: మాదాల రవి**

పోరాటాలకు చైతన్యం ఏకైక మార్గమని సినీ



నటుడు, నిర్మాత డాక్టర్ మాదాల రవి అన్నారు. అభ్యుదయ శక్తులు ఐక్యం కావాలని, వామపక్షాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. పోరాటాల ఖిల్లా ఖమ్మం జిల్లాకు రెడ్ సెల్యూట్ అంటూ ఉపన్యాసాన్ని ప్రారంభించారు. చదువు ఎందుకు? చదువు ఎందుకు?? చదువు ఎందుకురా..??? నలుగురిలో దీపమై నిలిచేందుకు రా..! అంటూ ఉద్రూతలూగించారు. వేలాది మంది కోసం ప్రాణమిచ్చే వాడు నిజమైన హీరో.. దాస్య శృంఖలాల నుంచి దేశానికి విముక్తి కల్పించిన భగత్ సింగ్, ప్రపంచ విప్లవాన్ని ముందుకు నడిపిన చే గువారా... బడుగు జీవుల కోసం పాటుపడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజమైన హీరోలని వ్యాఖ్యానించారు. ఒక్క రూపాయి కూడా పంచకుండా ఎంపీ, ఎమ్మెల్యేలు ఎప్పుడు ఎన్నికవుతారో ఆరోజే నిజమైన స్వాతంత్రం వచ్చినట్టని పేర్కొన్నారు. కళ కళ కోసం కాదు... కాసుల కోసం కాదు.. సమాజ చైతన్యం కోసమని 'ఎర్రమల్లెలు' పూయించిన మాదాల రంగారావు ప్రజానాట్యమండలి నుంచి వచ్చిన వారేనని చెప్పేందుకు గర్వపడుతున్నానని అన్నారు. ప్రజా కళాకారుడు సమాజానికి పట్టిన జబ్బును వదలగొట్టాలి అని పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో గరికపాటి రామ్మోహన్ రావు నిర్మించిన పుట్టిల్లు సినిమా ఈ కోవలోనిది అని చెప్పారు. భగత్ సింగ్ లాంటి మహోన్నత వ్యక్తులు ఇంట్లో పుట్టొద్దనే ... సమాజ ధోరణిలో ఎస్ఎఫ్ఐ మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. శ్రమజీవుల రక్తం నుంచి ఎర్ర జెండా పుట్టింది... ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని స్పష్టం చేశారు. ఏ వ్యవస్థ మారాలన్నా సాంస్కృతిక విప్లవం రావాలని పిలుపునిచ్చారు.

**ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి: టి. నాగరాజు**

విద్యా రంగంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు అన్నారు. విశ్వవిద్యాలయాల్లో పోస్టులు భర్తీ చేయాలని, రాష్ట్రంలో 1800 పాఠశాలలు ఏకో ఉపాధ్యాయులతో కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 4 వేల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఆరేళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ చేయాలన్నారు. రాష్ట్రంలో నూతన విద్యా విధానం అమలు కాకుండా అడ్డుకోవాలన్నారు. కొత్త నిర్ణయాలతో పోరాటాలకు వెళ్లాలని ఆహ్వాన సంఘం వైస్ చైర్మన్ ఐవీ రమణారావు, రిసెప్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు రవిమారుత్ సూచించారు. అధ్యయనం కొరవడితే తప్పుడు సమాచారం వ్యాప్తి చెందుతుందని హెచ్చరించారు. అధ్యయనం లేకుంటే సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టలేమని అన్నారు. ఈ బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ్, విద్యావేత్తలు మువ్వా శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఎఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, తుడుం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం వీధుల్లో కదంతొక్కుతూ ర్యాలీ..**

ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఖమ్మం నగర వీధుల్లో విద్యార్థులు కదం తొక్కుతూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జడ్పీ సెంటర్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ వైరా రోడ్ మీదుగా మహాసభల ప్రాంగణం భక్త రామదాసు కళాక్షేత్రం వరకు సాగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. నినాదాలు చేస్తూ విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జెండాలు, భగత్ సింగ్, చే గువారా ప్లకార్డులు, కోలాటం, డప్పు నృత్యాలు, కోయ కళాకారుల రేల నృత్యాలతో ఆద్యంతం ఆకట్టుకునేలా ప్రదర్శన సాగింది. బహిరంగ సభ అనంతరం ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలు భోజనాలు వడ్డించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి జెండా ఆవిష్కరించటంతో మహాసభలు ప్రారంభమయ్యాయి. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. నాగరాజు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.

# రెవెన్యూమంత్రి పేరిట వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరు అరెస్ట్

- అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు
- మంత్రి పొంగులేటి హెచ్చరిక

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్సనల్ అసిస్టెంట్ ( పిఏ) ల మని చెప్పి అమాయకులను మోసగిస్తున్న ఇద్దరు వ్యక్తులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బుస్సా వెంకటరెడ్డి (వయస్సు 34), మచ్చ సురేష్ (వయస్సు 30) హైదరాబాద్ నాగోల్లో నివాసముంటున్నారు. వీరు మంత్రిగారి పిఎలమంటూ రెవెన్యూ అధికారులు, పోలీసులకు ఫోన్లు చేసి వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి వచ్చిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు. ఇక నుండి తన పిఎలమంటూ ఎవరైనా ఫోన్ చేస్తే, ఎలాంటి చిన్న అనుమానం కలిగినా సచివాలయంలోని తన కార్యాలయం 040-23451072 / 040-23451073 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజలకు సూచించారు. ఎవరైనా ఈ విధంగా అధికారాన్ని దుర్వినియోగపరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రజతోత్సవ సభకుదఉప్పెనలా కదిలి రండి

- ఎంపీ వద్దిరాజు పిలుపు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**



భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)రజతోత్సవాల సందర్భంగా ఈనెల 27వతేదీన హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే భారీ బహిరంగసభకు పెద్ద సంఖ్యలో తరలి రావలసిందిగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు.ఉమ్మడి రాష్ట్రంలో మన తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను చూసి చలించిపోయి డిప్యూటీ స్పీకర్ పదవిని తృణప్రాయంగా త్యజించి పార్టీని స్థాపించి ప్రజలకు కొండంత ధైర్యాన్నిచ్చిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు గొప్ప నాయకుడని ఎంపీ రవిచంద్ర అన్నారు.అహింసా మార్గంలో మహోద్యమాన్ని నడిపి దేశంలోని మెజారిటీ రాజకీయ పార్టీలను ఒప్పించి ఢిల్లీ పాలకుల మెడలు వంచి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన మహనీయులు కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో కొనియాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి పదవిని చేపట్టి,పదేళ్ల తన సుపరిపాలనలో సంక్షేమం, అభివృద్ధి రెండు కండ్లుగా రాష్ట్రాన్ని బంగారు మయంగా తీర్చిదిద్దిన దార్శనికులు కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అలవికాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు వాటిలో ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేకపోవడంతో ప్రజలు తిరిగి బీఆర్ఎస్, గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ వైపు చూస్తున్నారని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో జరుగుతున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మహా కుంభమేళకు దండు కట్టిన మాదిరిగా గులాబీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తెలంగాణవాదులు, ఉద్యమకారులు,అన్ని వర్గాల ప్రజలు తండోపతండాలుగా చేరుకుని మహానేత కేసీఆర్ గారికి అపూర్వ స్వాగతం పలుకుదామని,ఆయన నాయకత్వాన్ని మరింత శక్తివంతం చేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.

## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు





**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు కార్తీక్-పల్లవిలను ఆశీర్వదించారు.ఎంపీ రవిచంద్ర సమీప బంధువులు బర్మ గంగారావు-సునీతల ద్వితీయ పుత్రుడు కార్తీక్ పెళ్లి సంగారెడ్డి వాస్తవ్యులు కాసాల అరుణ-స్వర్గీయ అనంతయ్య ఏకైక కుమార్తె పల్లవితో ఈనెల 23వతేదీ బుధవారం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కండ్లకోయ కేఏస్ఆర్ కన్వెన్షన్ హాలులో శుక్రవారం ఏర్పాటు చేసిన రిసెప్షన్ కు ఎంపీ రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి,పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులు కార్తీక్-పల్లవికి తన ఆశీస్సులు అందజేశారు.అలాగే,వద్దిరాజు దేవేందర్-ఇందిర, వారి కుమారుడు-కోడలు వద్దిరాజు నాగరాజు-డాక్టర్ అర్చిత, డాక్టర్ జే.ఏన్.వెంకట్-సునీత,బర్మ చక్రపాణి,బర్మా సత్యనారాయణ-వినోదిని బాయి తదితరులు అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఎంపీ వద్దిరాజు ఎల్కతుర్తి సభాస్థలి సందర్శన



**వరంగల్ బ్యూరో, కెరటం న్యూస్**

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం ఎల్కతుర్తి సభాస్థలిని సందర్శించారు. బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఈనెల 27వతేదీన జరిగే భారీ బహిరంగసభ కోసం కొనసాగుతున్న పనులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్,రేగా కాంతారావు,పెద్ది సుదర్శన్ రెడ్డి,మెచ్చా నాగేశ్వరరావు, హరిప్రియ నాయక్,జాజాల సురేందర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మునిసిపల్ మాజీ ఛైర్ పర్సన్ కాపు సీతా మహాలక్ష్మి, పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇంఛార్జి రామకృష్ణ తదితరులతో కలిసి పరిశీలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం, పినపాక,కొత్తగూడెం, అశ్వారావుపేట,ఇల్లందు నియోజకవర్గాల నుంచి సభకు వాహనాలు వచ్చే మార్గం,వాటిని నిలిపి ఉంచే స్థలం,అనంతరం తిరిగి వెళ్లే రోడ్డు వివరాలను ఎంపీ రవిచంద్ర మ్యాప్ ద్వారా నాయకులు, సమన్వయకర్తలకు వివరించారు.మ్యాప్ ప్రతులను ఎంపీ వద్దిరాజు వారికి అందజేశారు.

## నేడు పెద్ద తండాలో జై బాపు....

- **జై భీమ్... జై సంవిధన్**
- **కాంగ్రెస్ నేత తుంబూరు దయాకర్ రెడ్డి**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

జై బాపు... జై భీమ్... జై సంవిధన్ కార్యక్రమం ఈ నెల 26వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండాలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జై బాపు... జై భీమ్ ... జై సంవిధాన్ జిల్లా ఇన్ చార్జి మల్ రెడ్డి రామ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. కావున ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, డైరెక్టర్లు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చరణ్ తేజకు సత్కారం



**చింతకాని, కెరటం న్యూస్**

ఖమ్మం జిల్లా చింతకాని నామారం గ్రామం నర్సింశెట్టి హరనాథ్ బాబు-నాగమణి దంపతుల రెండవ కుమారుడైన చరణ్ తేజ ఐ ఎ యస్ లో స్టేట్ ర్యాంకు సాధించి మన ఘనతను చాటి చెప్పిన మున్నూరు కాపు ముద్దు బిడ్డకు మున్నూరు రాష్ట్ర కాపు జిల్లా నాయకత్వం ఘన సత్కారం చేయడం జరిగింది.స్థానిక వీడివోస్ కాలనీ పగడాల కిషోర్ వారి ఇంటినందు జరిగిన కార్యక్రమంలో మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీ శెట్టి రంగారావు, మున్నూరు కాపు నగర అధ్యక్షులు మదూరి పూర్ణచంద్రరావు, నగర నాయకులు సముద్రాల శ్రీనివాసరావు, సంపటి నర్సింహరావు, మాటేటి రవి, కమతం రఘు మరియు జిల్లా రిపోర్టర్ రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ది ఆశయశుద్ధి, చిత్తశుద్ధి

- **గాంధేయ మార్గంతో రాష్ట్రం సాకారం..**
- **కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు..**
- **ఆదివారం వరంగల్ లో జరుగనున్న బహిరంగసభను విజయవంతం చేయాలి :**
- **ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతమధుసూదన్..**
- **ధాన్యం కొనుగోళ్లలో రాజకీయం.. మాజీ ఎమ్మెల్యే సండ్ర..**
- **బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలి.. మాజీ ఎమ్మెల్యే కందాళ..**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయశుద్ధితో, చిత్తశుద్ధితో గాంధేయమార్గంలో ఉద్యమం చేసి రాష్ట్ర ఏర్పాటును సాకారం చేశారని, 24 ఏళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. ఆదివారం అనగా 27 ఏప్రిల్న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని, బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలని సూచించారు. శుక్రవారం ఖమ్మంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి తదితరులుతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ముందుగా జమ్మూకాశ్మీర్లోని పహెల్గాంలో ఉగ్రదాడిలో మరణించినవారి కోసం మౌనం పాటించారు.తెలంగాణ బిడ్డల ఆకాంక్షలు నెరవేర్చేందుకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనే లక్ష్యంగా కేసీఆర్ చూపిన పఠిమ మరువరానిదని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీని



స్థాపించి 25వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా, తెలంగాణ ఉద్యమానికి వేదికగా నిలిచిన వరంగల్ జిల్లాలో ఆదివారం రజతోత్సవ సభ జరుగుతుందని వెల్లడించారు. 24 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ అనేక ఎత్తుపల్లాలను చూసిందని, గుప్పెడు మంది ఉద్యమకారులతో ముందుకుసాగిందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ముందుకు సాగిందని చెప్పారు. చిత్తశుద్ధి, ఆశయశుద్ధితో గాంధేయ మార్గంలో కేసీఆర్ ముందుకు సాగారని, రాష్ట్రం సిద్ధించాక భారత దేశంలోనే గొప్ప రాష్ట్రంగా మలచాలని కేసీఆర్ భావించి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు.

**మోసపూరిత హామీలిచ్చిన కాంగ్రెస్..**

పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అనేక పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారని, 16 నెలల పాలనలోనే కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పనిచేస్తుందని ప్రజలు ఇప్పుడు గుర్తుకు తెచ్చుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ముందుకుసాగాలంటే కేసీఆర్ రావాలే అని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఆదివారం వరంగల్ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, భవిష్యత్ కార్యాచరణపై కేసీఆర్ దిశానిర్దేశం చేయబోతున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని 5 నియోజకవర్గాల్లోని బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తాము వస్తామని ముందుకు వస్తున్నారని, ఎండల నేపథ్యంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ యువతకు మాత్రమే రావడానికి అవకాశమిస్తున్నామని చెప్పారు. జిల్లాకు 30 వేలు రావాలని తమకు పైనుంచి ఆదేశాలు వస్తే ఇప్పటికే 40 వేల మంది బహిరంగ సభకు రావడానికి సిద్ధమయ్యారని తెలిపారు.

**ధాన్యం కొనుగోళ్లలో రాజకీయాలు.. సండ్ర వెంకటవీరయ్య:**

ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించారు. జిల్లాలోని ఏ ప్రాంతానికి వెళ్లినా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బస్తాలు ఇందిరమ్మ కమిటీలకు అప్పగించారని, ధాన్యం కొనుగోళ్లలో కూడా రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు నడుపుతున్నారని, తప్పుడు పద్ధతుల్లో రాజకీయ ప్రేరేపిత కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లపై శ్రద్ధ వహించాలని సూచించారు. అధికార యంత్రాంగం వెంటనే అప్రమత్తమై ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ: ఆదివారం వరంగల్లో జరుగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా నుంచి భారీ ఎత్తున ప్రజలు, పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు. మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వర రావు, బానోత్ చంద్రావతి, మాజీ డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, మాజీ ఖమ్మం రూరల్ జడ్పీటీసీ వర ప్రసాద్, కార్పొరేటర్ %ఴ% ఖమ్మం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ మరియు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, సీనియర్ నాయకులు %ఴ% ఉద్యమ కారులు ఉప్పల వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషబోయిన వీరన్న, వేముల వీరయ్య, మైనారిటీ నాయకులు తాజుద్దీన్, సీనియర్ నాయకులు %ఴ% అడ్వకేట్ బిచ్చాల తిరుమలరావు, ఉద్యమకారులు లింగనబోయిన సతీష్, నాయకులు మంచా నాయక్, బానోత్ రవి, జమీల్ షేక్, ఉపేందర్ రెడ్డి, ముత్యాల వెంకటప్పారావు, సద్దాం షేక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిపిఐ బహిరంగ సభ

- **హాజరు కానున్న కూనంనేని, పువ్వాడ, బాగం**
- **1000 మందితో ర్యాలీ**
- **సిపిఐలో చేరనున్న వరద ఆయన అనుచరులు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 26న ఖమ్మం నగరంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సిపిఐ నగర కార్యదర్శి, రాష్ట్ర సమితి సభ్యులు ఎస్కె జానిమియా తెలిపారు. నగరానికి చెందిన ప్రముఖుడు వరద నర్సింహారావు తన 1000 మంది అనుచరులతో సిపిఐలో చేరుతున్న సందర్భంగా ఈ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. చేరికలను పురస్కరించుకుని ఖమ్మం ముస్తఫానగర్ సెంటర్ నుంచి అల్లిపురం రోడ్డులోని బహిరంగ సభా స్థలి వరకు 1000 మందితో ర్యాలీ నిర్వహించనున్నామన్నారు.




బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు, మాజీ –ఎంఎల్సి పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా –సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా తో పాటు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారని జానిమియా తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు.

# యస్.బి.ఐ.టి.లో ఘనంగా ఆరోహన్ 2025 టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు








**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో ఆరోహన్ 2025 పేరుతో టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను జె.యన్.టి.యు. రిటైర్డ్ ప్రొఫెసర్ కె.యమ్. లక్షణరావు, టెక్స్ స్కై సి.ఈ. ఒ. బత్తినేని స్వాతి, టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య, కళాశాల చైర్మన్ గుండాల కృష్ణలతో కలసి జ్యోతి ప్రజ్వలన కావించి ప్రారంబించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన లక్షణరావు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో కృతిమ మేధస్సు అన్ని రంగాలలో చొచ్చుకు పోతుందని కావున ఏ.ఐ.పై విద్యార్థులకు పూర్తి అవగాహన అవసరం అని దానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలు ఏ.ఐ. ఆధారితముగా మలుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు వారి సొందమవుతుందని తెలిపారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులకు నూతన అవకాశాల కల్పనలో భాగంగా ఇన్ ఫోసిస్, ఐ.బి.యమ్. టాస్క్, ఐ.సి.టి. అకాడమి, మాంగో డిబి, హనీవెల్ తదితర ప్రముఖ కంపెనీలతో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులకు సాంకేతిక శిక్షణ తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలపై అవగాహనా కల్పించటం కోసం ఇటివంటి కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన బత్తినేని స్వాతి మాట్లాడుతూ తాను యస్.బి.ఐ.టి కళాశాల పూర్వ విద్యార్థిని అని ఇప్పుడు ఈ కార్యక్రమానికి అతిథిగా రావడం ఆనందంగా ఉందన్నారు. యస్.బి.ఐ.టి విద్యార్థులు కమ్యూనికేషన్, సాంకేతిక విషయాలలో చాలా నైపుణ్యం కలవారని అన్నారు. టాస్క్ ప్రాజెక్ట్ మేనేజర్ బాలు ప్రవరాఖ్య మాట్లాడుతూ యస్.బి.ఐ.టి విద్యార్థులు ఎక్కువ మంది నూతన సాంకేతిక ఆవిష్కరణలలో దేశంలోనే అగ్ర స్థానంలో ఉన్నారని ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని ఆకాంక్షించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో పాటుగా ప్రముఖ బహుళజాతి కంపెనీలలో ఉన్నత స్థానాలే లక్ష్యంగా శ్రమిస్తున్నారని వారికి తగిన సహాయ సహకారాలు అందించడానికి టి.పి.ఒ. సెల్ ఎల్లపుడు సిద్ధంగా ఉంటుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను అంది పుచ్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా? జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ఆరోహన్-2025 లో పలు సాంకేతిక పోటీలైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్, స్లైడ్ డిక్, కోడ్ స్ప్రింట్, సర్క్యుట్రిక్స్, క్విజ్తో పాటు నాన్ టెక్నికల్ పోటీలైన ట్రెజర్ హంట్, స్నాప్ సాట్ సాగా, ఫ్రైమ్ ఫ్లెక్స్ మొదలగు వాటిలో ఖమ్మం జిల్లాలోనే ఇతర కళాశాలల నుండి 69 మంది విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. చివరగా ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెమెంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డాఎం యన్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వనమా రాఘవ బృందం వరంగల్ ఎల్కతుర్తి సభాస్థలి సందర్శన

- **ఎంపీ వద్దిరాజు ఆధ్వర్యంలో పర్యటించిన వనమా రాఘవ**
- **ఈ నెల 27న జరిగే రజితోత్సవ సభకు భారీ ఎత్తున తరలిరావాలి.**
- **సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు**
- **టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు**



**కొత్తగూడెం కెరటం న్యూస్**

ఈ నెల 27వ తేదీన వరంగల్ లోని ఎలుకతుర్తి ప్రాంతంలో జరగనున్న బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో జరుగుతున్న పార్టీ రజితోత్సవ బహిరంగ సభాస్థలని రాజ్యసభ సభ్యులు వద్దు రవిచంద్ర ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, మెచ్చా నాగేశ్వర రావు, హరిప్రియ నాయక్, జాజాల సురేందర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగాల రాజేందర్, మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతా మహాలక్ష్మి, పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇంఛార్జి రామకృష్ణ తదితరులతో కలిసి కొత్తగూడెం నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేంద్రరావు పరిశీలించారు. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులతో కలిసి శుక్రవారం మధ్యాహ్నం ఎల్కతుర్తి సభాస్థలిని సందర్శించారు. బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఈనెల 27వతేదీన జరిగే భారీ బహిరంగసభ కోసం కొనసాగుతున్న పనులను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్లు పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి సభకు వాహనాలు వచ్చే మార్గం,వాటిని నిలిపి ఉంచే స్థలం,అనంతరం తిరిగి వెళ్లే రోడ్డు వివరాలను ఎంపీ రవిచంద్ర మ్యాప్ ద్వారా నాయకులు, సమన్వయకర్తలకు వివరించారు.మ్యాప్ ప్రతులను ఎంపీ వద్దిరాజు వారికి అందజేశారు.. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు,పాల్వంచ టౌన్ బిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, డిష్ నాయుడు,కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, ఉర్దూఘర్ మాజీ ఛైర్మన్ అన్వర్ పాషా,మాజీ కౌన్సిలర్లు అంబుల వేణు, రుక్మాందర్ బండారి, వేముల ప్రసాద్, దూడల కీరణ్, నవతన్, కంచర్ల రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదంపై సిపిఐ ఉవ్వెత్తున నిరసన

**కొత్తగూడెం కెరటం న్యూస్**

జమ్మూ-కాశ్మీర్ పెహల్గామ్ పర్యాటక ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్' నుంచి బస్టాండు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద ఉగ్రదాడిని కండిస్తూ మానవాహారం నిర్మించి నినాదాలు చేశారు, మృతులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై జరిగిపిన జరిపిన దాడి, హత్యాకాండ పిరికిపంద చర్యని, ఈ చర్యను భారత పౌరసమాజం సహించబోదన్నారు. ఉగ్రవాదానికి మతం ఉండదని, పహాల్గమ్లో హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా చంపేశారని, అత్యంత ఘోరమైన మరణహోమాన్ని కూడా రాజకీయ లబ్ది కోసం వాడుకోవాలని చూసే దుర్మార్గుల పన్నాగాలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. వారం రోజుల క్రితమే పాకిస్థాన్ సైన్యాధికారు, ఉగ్రవాద కమాండర్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నప్పటికీ వాటిని పసిగట్టడంలో కేంద్ర బలగాలు, ప్రభుత్వం ఎందుకు ఫైఫల్యం చెందారో దేశ ప్రజలకు బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ఇంటిలిజెన్స్ సంస్థ దాడుల విషయాన్ని ముందే కేంద్రానికి , ఈ దాడికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కె సారయ్య, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, పట్టణ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, గొనె మని, మాతంగి లింగయ్య, నూనావత్ గోవిందు, ఖయూమ్, జాకబ్, గుత్తుల శ్రీనివాస్, దాట్ల శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# 2011బ్యాచ్ సిజెఎల్ఎమ్‌లకు ఏరియర్స్ ఇవ్వాలి

- **టి జి యు ఈ ఈ యు - సీఐటీయూ**



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

విద్యుత్ సంస్థలలో 2006లో జేఎల్ఎంల కోసం నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది . తదుపరి ఐదు సంవత్సరాల తర్వాత 2011లో కొంతమందిని సి జె ఎల్ ఎమ్ గా రెగ్యులరై చేసి ఉద్యోగాలు ఇచ్చినారు . అప్పటినుండి వీరికి మానటరీ బెనిఫిట్ ఇవ్వలేదు . వీరికి తెలంగాణ హైదరాబాదు ఎస్పీడీసీఎల్ లో , ఆంధ్ర ప్రభుత్వం ఈ సౌకర్యం కల్పించినరు కానీ తెలంగాణలో మన వరంగల్ కంపనీ 16 జిల్లాలలో ఉన్న కార్మికులకు 2011 జెల్ ఎం వారి కి సౌకర్యం కల్పించలేదు . రావాల్సిన బకాయిలు చెల్లించ లేదు . కావున బకాయిలు చెల్లించాలని కంపనీ వ్యాప్తంగా ఎస్.ఈ లకు దరఖాస్తు ఇవ్వడం జరిగింది . ఖమ్మం జిల్లా లో డివిజనల్ ఇంజనీర్ టెక్నికల్ బాబురావు , పి వో తిరుపతి కి తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ తరపున వినతిపత్రం ఇవ్వడం జరిగినది . ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం . ప్రసాద్ , ఖమ్మం జిల్లా కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు , వర్కింగ్ ప్రెసిడెంట్ , దొడ్డ వెంకట్ , రూరల్ డివిజన్ కార్యదర్శి సీతయ్య , డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపిరెడ్డి , జిల్లా ట్రెజరర్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మసీలో ఫాలక్ నాజ్ కు డాక్టరేట్ ప్రదానం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

హైదరాబాద్ చైతన్య డీమ్డ్ టూ బీ యూనివర్సిటీ ఫార్మసీ విభాగం పరిశోధకురాలు ఫాలక్ నాజ్ డాక్టరేట్ సాధించారు. ఈ మేరకు శుక్రవారం సీడీసీ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్.వి. పురుషోత్తం రెడ్డి, మరియు సాత్వికరెడ్డి, వైస్ చాన్సర్ జి.దామోదర్, డీన్ అఫ్ ఫార్మసీ శంకరయ్య, డీన్ అఫ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ టీ. క్రిస్టోఫర్, పరీక్షల నియ ంత్రణాధికారి రాజేందర్లు ఫాలక్ నాజ్ డాక్టరేట్ ప్రకటించారు. ఫార్మకాలజీ' అనే అంశంపై సీడీసీ కళాశాల ఫార్మసీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ప్రవీణ పర్యవేక్షణలో ఫాలక్ నాజ్ సమర్పించిన పరిశోధన గ్రం థానికి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టరేట్ సాధించిన ఫాలక్ నాజ్ ప్రస్తుతం ఖమ్మంలోని బ్రౌన్స్ ఫార్మసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నారు. ఫాలక్ నాజ్ భర్త అస్లాం ఖాన్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ లో సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు, అత్తమామలు వహీద్ ఖాన్, జీబత్ పర్వీన్, తల్లిదండ్రులు నిఖాత్ సుల్తానా, వరంగల్ క్రిస్టియన్ కాలనీలోని యూనిక్ హైస్కూల్ డైరెక్టర్ మీర్జా సమీ ఉల్లా బేగ్, అన్న మీర్జా ఉమేర్ ఉల్లా బేగ్, మరిది అసిఫ్ ఖాన్ , పిల్లలు మహిర ఖాన్ మరియు మొయినుద్దీన్ ఫాలక్ నాజ్ ను అభినందించారు.